మాట్లాడుతున్న కలెక్టర్ టీఎస్ దివాకర

తాగునీటి సరఫరాపై ఆరా తీయాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, జనవరి 31 : ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకొని ఇంటింటికీ వెళ్లి మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై ఆరా తీయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మిషన్ భగీరథ నీటి సరఫరాలపై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వేసవి కాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యలపై చర్చించారు. సమావేశంలో మిషన్ భగీరథ వరంగల్ సీఈ సురేశ్, ఎస్ఈ మల్లేశం, ఆర్డబ్ల్యూ ఎస్ డీఈలు, ఏఈలు, తొమ్మిది మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, జిల్లాలోని జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారి భద్రత మన అందరి బాధ్యత అని కలెక్టర్ దివాకర అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవాణాశాఖ కార్యాలయం నుంచి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు సందర్భంగా రహదారి సురక్ష అభియాన్-శ్రద్ధ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్ల నియామకం

ములుగురూరల్, జనవరి 31 : ములుగు జిల్లాలోని 10మండలాలకు స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తూ ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలానికి స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి, జిల్లా యువజన క్రీడల ఇన్‌చార్జి అధికారి తుల రవిని నియమించగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా ములుగు మండలానికి జిల్లా పశువైద్యాధికారి కే కొమురయ్య, వెంకటాపూర్‌కు డీసీఎస్‌వో సయిద్ సహాఫైదల్ హుస్సేనీ, గోవిందరావుపేటకు మైన్స్ ఏడీ బీ జయరాజు, తాడ్వాయికి డీఏవో సురేశ్‌కుమార్, ఏటూరునాగారానికి సివిల్ సప్లై డీఎం రాంపతి, మంగపేటకు డీఐవో సిద్ధార్థరెడ్డి, కన్నాయిగూడెంకు ఏపీడీ వెంకటనారాయణ, వాజేడుకు డీసీవో సర్దార్‌సింగ్, వెంకటాపురం(నూగూరు)కు డీఐవో బీ అప్పలనాయకుడును నియమించారు.



వివాహ నిశ్చితార్థ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి

వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్‌లో నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె భద్రయ్య-కోమల దంపతుల కుమారుడు వంశీ-సృజన వివాహ నిశ్చితార్థ వేడుకకు నర్సంపేట, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, గండ్ర వెంకటరమణ రెడ్డి హాజరై వారిని ఆశీర్వదించారు. వారి వెంట భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పింగిళి రవీందర్‌రెడ్డి, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్‌పటేల్, పిట్టల చందు, సూరిపల్లి సొసైటీ మాజీ చైర్మన్ బండ సత్యనారాయణరెడ్డి, నెక్కొండ మండల సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి రాజు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొమ్మటి పురుషోత్తం, కాట వీరస్వామి, పిట్టల వెంకన్న, సంపత్ ఉన్నారు.

మల్లూరు అర్చకుడికి పదవీ విరమణ సన్మానం

అర్చకుడిని సన్మానిస్తున్న దేవస్థాన సిబ్బంది

మంగపేట, జనవరి 31 : మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన అర్చకుడు కైంకర్యం రాఘవాచార్యులు శుక్రవారం పదవీ విరమణ పొందగా, దేవస్థాన ఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. రాఘవాచార్యులు సేవల అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సహచర అర్చకులు రాజశేఖరశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, సుధీర్, సీతారాములు, వెంకటనారాయణశర్మ, అజయ్, గణేశ్, నరేశ్, భక్తులు పాల్గొన్నారు.

స్త్రీనిధి రుణాలు ఇవ్వడంలో అధికారుల అలసత్వం

మైక్రో ఫైనాన్స్‌ను ఆశ్రయిస్తున్న మహిళలు

మహాముత్తారం, జనవరి 31 : ప్రభుత్వం మహిళలకు స్త్రీనిధి రుణాలు అందించి వ్యాపారరంగంలో ప్రోత్సహిస్తున్నది. మండలంలోని ఇందిర మహిళా శక్తి (సెర్ప్)లో భాగంగా పెగడపల్లి మహిళలకు స్త్రీనిధి రుణాలు ఇవ్వడంలో ఆ శాఖ అలసత్వం వహిస్తోందని వారు ఆరోపించారు. గ్రామంలో రెగ్యులర్‌గా రుణాలు చెల్లిస్తున్న వారికి రుణాలు ఇవ్వకుండా రుణాలు చెల్లించని వారు చెల్లిస్తేనే రుణాలు ఇస్తామని అంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహిళలు మైక్రో ఫైనాన్స్‌ను ఆశ్రయిస్తున్నారని, ఇందుకు స్త్రీనిధి శాఖ అధికారులే బాధ్యులు అని తెలిపారు. ఇదే విషయమై భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.

మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

బహుమతులు అందజేస్తున్న ఎంఈవో

కాటారం, జనవరి 31 : ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో కాటారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ శుక్రవారం నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌ను మండల విద్యాధికారి శ్రీదేవి, కాంప్లెక్స్ హెచ్ఎం ఉమారాణి, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు ప్రారంభించారు. అనంతరం మండలంలో మొదటి మూడు స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం సమ్మయ్య, ఫిజిక్స్ ఫోరం మండల బాధ్యులు పద్మజ, శ్రీనివాస్, సంపత్, లక్ష్మయ్య, నలిని, రాజయ్య, పరంసింగ్, మనోహర్‌రెడ్డి, జ్యోతి, మౌనిక, శ్వేత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

భూపాలపల్లిని పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దాలి

- **కలెక్టర్ రాహుల్‌శర్మ**
- **వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి**
- **వివిధ శాఖల అధికారులతో సమీక్ష**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి, టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో అటవీ, దేవాదాయ, ఆర్కియాలజీ మ్యూజియం, విద్యా, ఇరిగేషన్, పర్యాటకశాఖ, పర్యాటక సంస్థ, సమాచార, యువజన సర్వీసులు, మైనార్టీశాఖల అధికారులతో జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశాన్ని కలెక్టర్ రాహుల్‌శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలపై చర్చించారు. పర్యాటకశాఖ ద్వారా మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గణపురం చెరువు, పాండవులగుట్ట వద్ద చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొడవటంచలో రాష్ట్ర పర్యాటకశాఖ ద్వారా విడుదలైన బడ్జెట్ వినియోగించాలనే అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా మే నెలలో జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వద్ద అవసరమైన ఏర్పాట్లు, మైలారం ప్రాంతంలోని అభివృద్ధి పనులకు అటవీశాఖ భాగస్వామ్యం, పాఠశాలలు, కాలేజీల్లో యువ టూరిజం క్లబ్‌ల ఏర్పాటు ద్వారా టూరిజం అభివృద్ధి చేసే అంశాలపై చర్చించారు. తెలంగాణ దర్శిని ద్వారా పర్యాటక ప్యాకేజీలను రూపొందించి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి నవీన్‌రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి శివాజీ, సహాయ పర్యాటకశాఖ అధికారి సూర్యకిరణ్, పర్యాటకశాఖ డీఈ ధనరాజ్, జిల్లా పర్యాటక, యువజన సర్వీసులశాఖ అధికారి రఘు, ఆర్కియాలజీ ఏడీ రాములు నాయక్, దేవాలయశాఖ ఈవో మహేశ్, విద్యా శాఖ ఏఎంవో లక్ష్మణ్, పర్యాటకశాఖ ఏఈ విజయ్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశపు హాల్‌లో గ్రామ పంచాయతీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా ఫిబ్రవరి 1నుంచి 10రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణ రావు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి..

అనంతరం కలెక్టర్ నేషనల్ డీ వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలోని పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బంది డీ వార్మింగ్ డేలో భాగస్వాములై పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి..

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

గణపురం, జనవరి 31: గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సేన భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నింటి మణిదీప్ ఆధ్వర్యంలో శుక్రవారం కేటీఆర్ సేన క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ మధుసూదన్, మాజీ ఉపసర్పంచ్ రజియా, మాజీ ఎంపీటీసీ దాసరి రవి, సీనియర్ నాయకులు పిన్నింటి శ్రీనివాస్‌రావు, రామదాసు రాజు, సాంబారెడ్డి, ప్రమీల, వైనాల వెంకటేశ్, దాసరి నగేశ్, కరే ప్రవీణ్, దేవేందర్, శ్రీనివాస్, గుండె సుమన్ పాల్గొన్నారు.

పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : పోటీ పరీక్షలకు సిద్ధపడే పాఠకులకు పుస్తకాలు అందుబాటులో ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో గ్రంథాలయ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసిన వివరాలు, 2025-2026 బడ్జెట్ అంచనాల ఆమోదం కోసం పంపేందుకు అధికారులతో సమీక్షించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, రమేశ్, పౌరసంబంధాల సమాచారశాఖ అధికారి హనుమంత్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి,రవీందర్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ములుగురూరల్, జనవరి 31 : 2వ విడత దళిత బంధు నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర దళిత బంధు ఐక్య పోరాట సమితి నాయకులు శుక్రవారం కలెక్టర్ టీఎస్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. సమితి రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య మాట్లాడుతూ దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి విషయాన్ని తెలియజేస్తామన్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కావేరి చిన్న కృష్ణ, కవ్వంపెల్లి బాబు, దర్శనాల సంజీవ, జనగం రవి, కాళ్ల రామకృష్ణ, మాదరి రాంబాబు, కర్నె ఓంకార్, రవి, శ్రీరాములు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో గద్దర్ జయంతి వేడుకలు

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : సమాజంలో ఉన్న అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక, తెలంగాణ ఉద్యమ కెరటం గద్దర్ (గుమ్మడి విఠల్) అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గద్దర్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భూపాలపల్లి మంజూరు నగర్ సెంటర్‌లో గద్దర్ విగ్రహాన్ని, వారి వర్ధంతి (ఆగస్టు6) నాటికి ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

మిర్చి తోటలను పరిశీలించిన అధికారులు

చిట్యాల, జనవరి 31 : మండలంలోని చల్లగరిగా గ్రామ శివారులో గల మిర్చి తోటలను ఉద్యానవనశాఖ డివిజనల్ అధికారి సునీల్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కలిసి సందర్శించారు. ఇటీవల గ్రామానికి చెందిన రైతులు ఓ కంపెనీకి చెందిన మిర్చి పంటను విత్తగా పూత, కాయ కాయకపోవడంతో బాధిత రైతులు ఫిర్యాదు మేరకు శుక్రవారం రావుల సురేశ్, దూదిపాల బుచ్చిరెడ్డి, జయపాల్‌రెడ్డి మిర్చి పంటలను పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుత మిర్చి పంటల పరిస్థితిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో శాస్త్రవేత్తలను క్షేత్రస్థాయిలో పరిశీలించే విధంగా చూడాలని కోరుతూ నివేదిక పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రమణకుమార్, రైతులు నర్సయ్య, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డ్రైవర్లు విధిగా హెల్మెట్, సీటుబెల్టు ధరించాలి

కలెక్టర్ రాహుల్‌శర్మ

బైక్ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే

కృష్ణకాలనీ, జనవరి 31 : హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోకుండా బయట పడొచ్చని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా రవాణా, పోలీసుశాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ అవగాహనపై మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీలు హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నాను. అనంతరం డా బిఆర్ అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, ఎస్పీ కిరణ్‌ఖరే మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యం చేరాలని సూచించారు. కార్యక్రమంలో రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని, అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ సంపత్‌రావు, సీఐలు నరేశ్‌కుమార్, మల్లేశ్, ఎస్సైలు, సింగరేణి , జెన్కో అధికారులు, ఇతరశాఖల అధికారులు, సిబ్బంది, బార్‌అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి నియామక పత్రాలను అందజేస్తున్న అల్లం రవీందర్, గొర్రె సాగర్, కుంభం క్రాంతి

బీఆర్ఎస్ చల్లగరిగ గ్రామాధ్యక్షుడిగా తిరుపతిరెడ్డి

చిట్యాల, జనవరి 31 : మండలంలోని చల్లగరిగా బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడిగా దావు తిరుపతిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ తెలిపారు. కాగా ఉపాధ్యక్షులుగా రావుల శ్రీనివాస్, సిరిపెల్లి సరన్న, ప్రధాన కార్యదర్శులుగా రావుల సురేశ్, కొల్లూరి మొగిలి, కార్యదర్శులుగా ఆరెల్లి కుమారస్వామి, జంగా లక్ష్మణ్, అల్లె స్వామి, మ్యాదరి రాజు, నోముల వేణు, కోశాధికారిగా పోలంపల్లి సుధాకర్, బీసీసెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా కేతిరి రాజమౌళిలను ఎన్నుకున్నారు. ఈ మేరకు పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డిలతో కలిసి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావు వినోదవీరరెడ్డి, కర్రె అశోక్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండీ రబ్బాని, మండల ప్రధానకార్యదర్శి ఏరుకొండ రాజేందర్‌గౌడ్, రవీందర్‌రావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ దామెరరాజు, నాయకులు పిట్ట సురేశ్, నాగరాజు, తిరుపతి, సదయ్య, స్వామి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, అశోక్, రాకేశ్, శ్రీకాంత్, ప్రవీణ్, మురళి పాల్గొన్నారు.

కోలుకుంటున్న విద్యార్థి

ఏటూరునాగారం, జనవరి 31 : చలిమంటలో పడి గాయపడిన మూడో తరగతి విద్యార్థి ఎట్టి భూదేశ్ స్థానిక సామాజిక వైద్యశాలలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నాడు. కొండాయి ఆశ్రమ పాఠశాల నుంచి మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాలకు గురువారం రాత్రి చికిత్స నిమిత్తం ఐటీడీఏ అధికారులు అంబులెన్స్‌లో తరలించారు. కాగా, కాళ్లకు చర్మ భాగంలోనే కాలడంతో ఇక్కడే చికిత్స అందిస్తున్నారు. సంఘటనపై విచారణ చేస్తున్నట్లు డీడీ పోచం తెలిపారు. నివేదికను ఐటీడీఏ పీవోకు అందచేయనున్నట్లు డీడీ తెలిపారు. ఘటన జరిగిన సమయంలో హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఒక ఏఎన్ఎం, ఇన్‌స్ట్రక్టర్ మాత్రమే పాఠశాలలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్, డీడీ పోచం, ఏటీడీవో క్షేత్రయ్యలు పర్యవేక్షిస్తున్నారు.

మండల స్థాయి పోటీల్లో ప్రతిభ

మహదేవపూర్,జనవరి 31 : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల సముదాయం ఆవరణలో శుక్రవారం మండల ఫిజికల్ సైన్స్ ఫోరమ్ అధ్యక్షుడు మడక మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి అలైఖ్య (కాళేశ్వరం), ద్వితీయ బహుమతి యక్షిత(మహదేవపూర్ బాలికలు), తృతీయ బహుమతి ఇక్ర (మహదేవపూర్ బాలుర) పొందారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సరిత, ఎస్సై పవన్‌కుమార్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, సారంగపాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

వాజేడు, జనవరి 31 : విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలని ఎంఈవో తేజావత్ వెంకటేశ్వరరావు సూచించారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం (ఎఫ్‌పీఎస్‌టీ)ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో జరిగిన భౌతిక, రసాయన శాస్త్ర పరీక్షల్లో బహుమతులు పొందిన విద్యార్థులను ఎంఈవోతో పాటు హెచ్ఎం ఆనందరావు అభినందించారు. ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్, ఆనంద్, రవికుమార్, రాజేశ్, రోజారాణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, జనవరి 31 : వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు, కరీంనగర్ -మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ పట్టభద్రులు. ఉపాధ్యాయ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయడంతో జిల్లాలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, జిల్లా పరిధిలో అభ్యర్థులు, ప్రజలు, రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియాలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ రానుందని, మార్చి 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని, అందరూ పాటించాలన్నారు.

శిబిరానికి 27మంది చిన్నారుల తరలింపు

ములుగురూరల్, జనవరి 31 : వరంగల్ ఎంజీఎం దవాఖానలో హైదరాబాద్ అపోలో దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ములుగు జిల్లా నుంచి ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా 27మంది పిల్లలను తరలించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు శుక్రవారం తెలిపారు. శిబిరంలో ఏడుగురు చిన్నారులకు గుండె సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, అందులో ఐదుగురికి గుండె శాస్త్ర చికిత్స అవసరం కాగా, మరో ఇద్దరికి రెండు నెలల తర్వాత మళ్లీ పరీక్షలు నిర్వహించి గుండె సమస్య నిర్ధారణకు రానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్, కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, డాక్టర్లు శ్రీలత, స్వప్న, ప్రత్యూష, వెంకటేశ్, నవీన్, ఏఎన్ఎం రమ, సుబాషిని, నాగమణి, స్వరూప, విజయ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్ నిర్మాతలు

వెంకటాపూర్, జనవరి 31 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులేనని డీఈవో జీ పాణిని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మండలంలోని జవహర్‌నగర్ మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న కేరీర్ కౌన్సెలింగ్, గైడెన్స్ ముగింపు కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సమన్వయకులు సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ అర్షం రాజు, కో ఆర్డినేటరల్ గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్‌లు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మురళీధర్, ప్రతాప్, ఫణిందర్ పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లో వేగం పెంచాలి

కృష్ణ కాలనీ, జనవరి 31 : భూపాలపల్లి పురపాలక సంఘం పరిధిలో పన్నుల వసూళ్లలో వేగం పెంచి 100శాతం పూర్తయ్యేలా కృషి చేయాలని భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ బిర